


# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

శుక్రవారం, అక్టోబర్ 27, 2023 పేజీలు :


### కార్యకర్తలను

## అన్ని విధాలుగా ఆదుకుంటా

**-రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**పాలకుర్తి, అక్టోబర్ 26, మనం న్యూస్ :** నియోజకవర్గంలోని ప్రజలను ప్రతి ఒక్కరినీ కాపాడుకునే బాధ్యత నాదేనని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గ్రామాల వారిగా పార్టీ కార్యకర్తలతోగురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ. నా గెలుపుకు సహకరించే ప్రతి కార్యకర్తలను ఆర్థికంగా ఎదగడానికి తప్పకుండా తమ వంతు సాయం చేస్తానని గ్రామాలలో పంట నష్టం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న కోతులను పట్టించి, దూరంగా అడవుల్లో వేయించి, రైతులకు కోతుల సమస్య లేకుండా చేస్తానని అన్నారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యే గా గెలిపించి నా గెలుపుకు సహకరించాలనికోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరు నవీన్, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, సర్పంచ్ వీరంనేని యాకాంతరావు, మండలంలోని సర్పంచులు, ఎంపిటిసి లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వమత సౌభ్రాతృత్వం బిఆర్ఎస్ విధానం

- **మతం ప్రేమ పంచాలి తప్ప విద్వేషాలను పెంచకూడదు**
- **బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్**



**కాజీపేట, అక్టోబర్ 26, మనం న్యూస్ :** సర్వమత సౌభ్రాతృత్వం బిఆర్ఎస్ విధానం అని, మతం ప్రేమ పంచాలి తప్ప విద్వేషాలను పెంచకూడదని ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. అసుంత భవన్ లో నిర్వహించిన దసరా మిలన్ కార్యక్రమంలో గురువారం పాల్గొని ఆయన మాట్లాడుతూ మనిషిని ఆధ్యాత్మికత మెరుగైన సమాజం వైపు నడిపించాలని ఆకాంక్షించారు. మతమేదైనా మనిషిని మనిషిగా చూసే తీరుని బోధించాలని తెలిపారు.మా తల్లిదండ్రుల నుంచి అన్ని మతాలను గౌరవించడం నేర్చుకున్నానని అన్నారు. ప్రతి సంవత్సరం అన్ని మతాల పెద్దలతో కలిసి దసరా పండుగను జరుపుకోవడం జరుగుతోందని అన్నారు.మతాల మధ్య చిచ్చుపెట్టే శక్తులనుంచి తెలంగాణ సమాజాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.మతాల కోసం కొట్లాడుకునే సమాజం నుంచి మార్పు రావాలని ఆకాంక్షించారు.కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీ అన్ని మతాలను గౌరవిస్తుందని అన్నారు. అన్ని పండుగలను అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. క్రిస్మస్,రంజాన్, బతుకమ్మ ఇలా పండుగలు ఏవైనా తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలకు,అన్ని పండుగలకు ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు.అన్ని మతాలకు పండుగల సందర్భంగా కానుకలను సైతం అందజేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఖాదీ బోర్డు చైర్మన్ మౌలానా యూసుఫ్ జహాది మజారి సాహెబ్,జిల్లా గ్రంథాలయ సం స్థ చైర్మన్ అజిత్ ఖాన్, మైనారిటీ కమిషన్ సభ్యులు దర్శన్ సింగ్,భద్రకాళి దేవస్థా నం ప్రధాన అర్చకులు బండారు శేషగిరి రావు,గురుద్వారా ప్రబంధ కమిటీ అధ్య క్షుడు సర్దార్ మహేందర్ సింగ్, బాప్టిస్ట్ చర్చ్ ఫాదర్ సురేష్,తెలుగు ఉపాసకులు అష్ఙల్, ప్రముఖులు మునా వర్ హుస్సే న్, నాయకులు నయిముద్దీన్, ఖుద్దూస్, నజీర్, ఖలీల్ పాల్గొన్నారు.

## గుడిసెవాసుల అభివృద్ధికి కట్టుబడి ఉంటా

- **సిపిఎం నుండి బిఆర్ఎస్ లో 3 వేల కుటుంబాల చేరిక**
- **జక్కలొద్దిలో ఎమ్మెల్యే నరేందర్ కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం**
- **గుడిసెవాసుల కుటుంబాలలో సభ్యుడిగా ఉంటా**
- **ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**



**వరంగల్, అక్టోబర్ 26, మనం ప్రతినిధి :** గుడిసెవాసుల అభివృద్ధి కి ఎమ్మెల్యే నరేందర్ కట్టుబడి ఉన్నానన్నారు వరంగల్ నగరంలో ఉన్నటువంటి జక్కలొద్ది ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్నటువంటి సిపిఎం గుడిసెలకు సంబంధించిన రామ సురేందర్ నగర్ ప్రాంతంలో సుమారు 3 వేల కుటుంబాలు బుధవారం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఉదయాన్నే జక్కలొద్ది సందర్శనకు వెళ్లారు ఈ సందర్భంగా ప్రజలందరూ కాలనీలో ఉన్న సమస్యలన్నిటిని ఎమ్మెల్యే **-మిగతా 2లో**

## ఢీ.. అంటే ఢీ..

- **ఇద్దరు 'గండ్ర' ల మధ్య బిగ్ ఫైట్**
- **రసవత్తరంగా భూపాలపల్లి రాజకీయాలు**
- **ఎత్తుకు పై ఎత్తులు**
- **పరిస్థితులపై ఎప్పటికప్పుడు అంచనాలు**
- **గ్రామాల్లో విస్తృత ప్రచారాలు**
- **చేరికలపై ప్రత్యేక దృష్టి పెట్టిన నేతలు**





**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 26, మనం ప్రతినిధి :** భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఢీ అంటే ఢీ అంటూ పోటీపడి ప్రచారాలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలో ప్రధానంగా ఈసారి ఇద్దరు గండ్రల మధ్య బిగ్ ఫైట్ ఎదురుకానుంది. ఇప్పటికే ఎత్తుకు **-మిగతా 2లో**

# ఢీ.. అంటే ఢీ..

**మొదటి పేజీ తరువాయి....** పైఎత్తులు వేస్తూ, ఆయా మండలాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనాలు వేస్తూ ముందుకు సాగుతున్నారు. గ్రామాల్లో విస్తృతంగా ప్రచారాలు నిర్వహిస్తూ చేరికలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తాను చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూనే, బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోలోని వివిధ పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎప్పటి కప్పుడు కార్యకర్తలతో టచ్ లో ఉంటూ పరిస్థితులను అడిగి తెలుసుకుంటున్నారు. ఆయా గ్రామాలలో పర్యటిస్తూ అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు కూడా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలపై వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. మరోవైపు కార్యకర్తలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఆయా గ్రామాలలో కార్యకర్తలు ప్రచారం చేసేలా చర్యలు చేపడుతున్నారు. ఇద్దరు అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా వివిధ పార్టీల నుండి తమ పార్టీలో నాయకులు కార్యకర్తలు చేరేలా పగడ్బందీ వ్యూహాలను రచిస్తున్నారు. దీంతో అటు నుండి ఇటు, ఇటు నుండి అటు నాయకులు, కార్యకర్తలు చేరుతూ పార్టీ కండువాలు మారుస్తున్నారు. ఏ పార్టీలో ఉంటే తమ భవిష్యత్ బాగుంటుందని అంచనాలు వేస్తూ కింది స్థాయిలోని అసంతృప్తి నేతలు పార్టీ మారుతున్నారు. ఇదిలా ఉండగా భూపాలపల్లి నియోజకవర్గంలో ఇద్దరు అభ్యర్థుల మధ్య గట్టి పోటీ నెలకొనే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ ఎన్నికల పోలింగ్ నాటికి ఏ పార్టీ బలహీన పడుతుందో, ఏ పార్టీ బలోపేతం అవుతుందో ఏ అభ్యర్థి విజయాన్ని సాధిస్తారో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఈసారి ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య నువ్వా నేనా అనే చందంగా తీవ్ర పోటీ నెలకొనడంతో నియోజకవర్గంలో ఎన్నికలు ఉత్కంఠగా సాగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో ఓ అభ్యర్థికి మరికొన్ని గ్రామాల్లో మరో అభ్యర్థికి ఇలా సమాన స్థాయిలో మెజారిటీ ఉన్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇరువురు ఎమ్మెల్యే అభ్యర్థులు రేసుగుర్రాల్లా ముందుకు పరుగు తీస్తున్నప్పటికీ చివరికి ఆ ఇద్దరిలో విజయం ఎవరిని వరిస్తుందో, భూపాలపల్లి గడ్డమీద ఏ పార్టీ జెండా ఎగురుతుందోననే ఉత్కంఠ పరిస్థితులు స్థానికంగా నెలకొన్నాయి.

### ఘనంగా దుబాయి క్రైస్ట్ వర్షిప్ సెంటర్‌లో

# మొదటి వార్షికోత్సవ కృతజ్ఞత కూడిక





**శ్రీనగర్ కాలనీ, అక్టోబర్ 26, మనం న్యూస్ :** దుబాయి క్రైస్ట్ వర్షిప్ సెంటర్‌లో మొదటి వార్షికోత్సవ కృతజ్ఞత కూడిక చాలా ఘనంగా, దేవునికి మహిమకరంగా జరిగింది. యూఏయిలోని అనేక ప్రాంతాలనుండి దేవుని ప్రజలు పాల్గొని ఆత్మీయంగా దీవించబడ్డారు. దైవజనులు డా జాన్‌వెస్లీ, బ్లెస్సీవెస్లీ దేవుని వాక్యం అందించి ప్రతి ఒక్కరి నిమిత్తం ప్రార్థించారు. ధన్య నిత్య ప్రశస్త చక్కని పాటను పాడి దేవుని మహిమపరిచారు. దుబాయిలోని క్రైస్ట్ వర్షిప్ సెంటర్ సంఘ పెద్దలు మరియు సభ్యులందరికి జాన్‌వెస్లీగారు కృతజ్ఞతలు తెలియచేశారు. పరిశుద్ధాత్మ దేవుడు సంఘాన్ని నానాటికి అభివృద్ధిలోనికి తీసుకొస్తున్నారు.









# గుడిసెవాసుల అభివృద్ధికి కట్టుబడి ఉంటా





**మొదటి పేజీ తరువాయి....** దృష్టికి తీసుకురాగా తూర్పు నియోజకవర్గంలో ఉన్నటువంటి సుమారు 40 గుడిసె కేంద్రాలలో ఎమ్మెల్యే నరేందర్ రోడ్లు డ్రైనేజ్, మంచినీరు, కరెంటు మీటర్లు, ఇండ్ల పట్టాలు అన్నిరకాల సౌకర్యాలు ఏర్పాటు చేసి వాళ్లందరిని సమావేశ పరిచి జనరల్ బాడీ సమావేశం నిర్వహించి కాలనీ కి కావాల్సిన సమస్యలన్నీ కూడా తెలుసుకోని పట్టాలందించిన తీరు హర్షణీయమని, ఈ సందర్భంగా జక్కలొద్దిలో ఏర్పాటు చేసిన గుడిసెల్లో రోడ్లు, డ్రైనేజ్, మంచినీళ్లు, కరెంట్ ఇలాంటి సౌకర్యాలు లేకుండా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గమనించిన ఎమ్మెల్యే ఆ ఊరు అభివృద్ధి కోసం తప్పకుండా సహకారం చేస్తానని గతంలో నగరంలో ఉన్నటువంటి సీపీఎం నాయకులు బిఆర్ఎస్ లో చేరినప్పుడు ఏదైతే హామీ ఇచ్చి వాళ్ళందరి కావాల్సిన డెవలప్మెంట్ పట్టాలతో సహా అన్ని అందించాం అలాగే ఈ జక్కలొద్దిని కూడా అభివృద్ధి చేయడానికి తాను బాధ్యత తీసుకుంటానని ప్రజలందరికీ హామీ ఇవ్వడం జరిగింది. ప్రజలందరూ ముక్కుమ్మడిగా సుమారు 3 వేల కుటుంబాలు ఎమ్మెల్యే నరేందర్ వెంట అడుగువేస్తామని రామ సందీప్ అట్లాగే అక్కడ ఉన్నటువంటి మిగతా సిపిఎం శాక కార్యదర్శులకు, నాయకులకు, మహిళా కార్యకర్తలకు, మహిళా లీడర్లు, అందరు ఎమ్మెల్యే నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరడం జరిగింది. ఎమ్మెల్యే నరేందర్ గులాబీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆ ఊరికి గతంలో ఉన్నటువంటి పేరు ప్రగతి నగర్ అని పెట్టారు కానీ ఆ ఊరికి ఎలాంటి ప్రగతి లేదు కాబట్టి అక్కడ గతంలో సిపిఎం పార్టీలో పనిచేసి గుడిసె వాసుల కోసం పేదల కోసం పనిచేసి అమరుడైనటువంటి కార్పొరేటర్ రామ సురేందర్ పేరు ఆయన జ్ఞాపకార్థంగా కాలనీకి రామ సురేందర్ నగర్ గా ఎమ్మెల్యేగా నామకరణం చేశారు. రామ సురేందర్ నగర్ ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటు మాలాంటి పేదల కోసం పనిచేసినటువంటి నాయకుడిని మేము కాపాడుకుంటామని అట్లాగే రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యే నరేందర్ వెంట నడిచి నరేందర్ గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపి రాబోయే ఎన్నికల్లో వరంగల్ తూర్పులో ఎగిరేది గులాబీ జెండా అని ఊరు అభివృద్ధి చేసుకోవడం కోసం ఎమ్మెల్యే నరేందర్ గెలిపించుకుంటామని వాగ్దానం చేసి తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, భోగి సువర్ణ సురేష్, బిఆర్ఎస్ నాయకులు దుబ్బ శ్రీనివాస్, మర్రి శ్రీనివాస్, శాఖ కార్యదర్శులు లావణ్య నిమ్మల, అల్లాడి యాకయ్య, వెంకటేశ్వర్లు బూడిద, కందగట్ల రఘుపతి , కోట విజయ్, కొత్తూరు అనిల్, కొత్తూరు రాజు, మంద కిట్టు, కలకోటి శ్యామ్, పూసల రేవతి, నరేష్, రత్న, అనూష, శంకర్, మైరునిస్సా, షాహిన్, లక్ష్మణ్, మానస, పూర్ణ చెందర్, సిహెచ్ రాజు, ఓర్సు, రేణుక, స్వప్న, కోమల, ప్రవళిక, ఇమ్మడి శ్రీనివాస్, ఎండి పాషా, జన్ను భరత్, మిట్టపెల్లి రమేష్, మొగుళ్ళ సునీల్, రెడ్డి సుమలత, ఆలనా, ఎండి షరీఫ్, బొంత సంపత్, లావణ్య తదితరులు పాల్గొన్నారు

# బిజెపి పార్టీకి పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు రాజీనామా ?

## స్టేషన్ ఘన్‌పూర్ అభ్యర్థికి ఎదురు దెబ్బ

**స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 26, మనం న్యూస్ :** ఘన్పూర్ నియోజకవర్గంలో రెండుసార్లు ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచి మూడవసారి బిజెపి అభ్యర్థిగా పోటీలో నిలబడిన పేరుమాల్ల వెంకటేశ్వర్లు ఈసారి టికెట్టు రాకపోవడంతో బిజెపి పార్టీతో కొంత అలక పోయాడు. అయితే ఈయన ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశాలు ఉన్నట్లు ఆయన సన్నిత వర్గాలు తెలియజేశాయి. ఈయన ఇండిపెండెంట్ నిలబడటంతో పార్టీకి కొంత నష్టం జరుగుతుందని కూడా బిజెపి పార్టీకి చెందిన సీనియర్ నాయకులు అంటున్నారు. అయితే మొన్నటి వరకు మాదాసు వెంకటేశు, పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే తనయుడు సుభాష్, గుండె విజయ రామారావు, చిలక విజయభాస్కర్లు, పోటీలో ఉన్నారు. ఇటీవల కాలంలో ఒక



గార్డెన్ లో కలిసి విలేకరుల సమావేశం కూడా నిర్వహించారు. ఎవరికీ టికెట్టు వచ్చినా కలిసి పనిచేస్తామని ఒప్పందం చేసుకున్నారు. అయితే సీనియర్ అయిన వెంకటేశ్వర్లకు కచ్చితంగా ఈసారి టికెట్ వస్తుందని ఆశించారు. బొజ్జపల్లి సుభాష్ కూడా తప్పకుండా నియోజకవర్గంలో గతంలో ఎమ్మెల్యేగా బొజ్జపల్లి రాజయ్య పనిచేశాడు. కొన్ని గ్రామాలలో పరిచయాలు ఉన్నాయి. కొంత క్యాడర్ కూడా ఉంది అయితే తప్పకుండా అదిష్టానం నాకే వస్తుంది అని ఆశపడ్డాడు. ఇప్పటివరకు టికెట్ కూడా



ప్రకటించలేదు. కానీ మాజీ మంత్రి గుండె విజయ రామారావు కె బిజెపి టిక్కెట్ వస్తుందని, పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు మాత్రం పార్టీకి దూరమవుతున్నట్లు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశాలున్నట్లు సన్నిత వర్గాలు తెలియజేశాయి. ఒకవేళ నిజంగా ఆయన పార్టీకి రాజీనామా చేస్తే, ఈయన పక్షాన ఉండే మాల సామాజిక వర్గం ఓట్లు ఇటు టిఆర్ఎస్ కె వెళతాయా లేక కాంగ్రెస్ కు వెళతాయా అని చర్చ కూడా కొనసాగుతున్నది. వెంకటేశ్వర్లను అధిష్టానం బుజ్జగిస్తుందా లేక వదిలి వేస్తుందా వేచి చూడాల్సిందే. మాజీ ఎంపీటీసీ గుర్రం ఫాతి కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

స్టేషన్ ఘన్‌పూర్ మండలం శివుని పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గుర్రం ఫాతి కుమార్ కాంగ్రెస్ అభ్యర్థి ఇందిర సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే గత కొంతకాలంగా ఫాతి కుమార్ మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య తో కలిసి పని చేశారు. ఇటీవల కాలంలో కడియం శ్రీహరి వర్గీలతో శివునిపల్లి గ్రామంలో అనేక కార్యక్రమాలలో పాల్గొన్నాడు. గత రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇందిర సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరిగింది

## -కాంగ్రెస్ గాలి వీస్తుంది
## -ప్రజా దీవన యాత్రలో నాయిని రాజేందర్ రెడ్డి

**కాజీపేట, అక్టోబర్ 26, మనం న్యూస్ :** బిఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరుగుతుందని, ఈ సునామిలో ప్రభుత్వం కొట్టుకుపోతుం దని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాజీపేట చౌరస్తా శివాలయం నుండి గురువారం ప్రజాదీవన యాత్ర ప్రారంభమై కృష్ణానగర్ కాలనీ, హనుమాన్ గుడి, జూబ్లీ మార్కెట్ మసీద్, వడ్డరి బస్తీ, సత్తయ్య సెట్ బిల్డింగ్ రోడ్డు, వేలంగని స్కూల్, సెయింట్ ఆన్స్ స్కూల్ బ్యాక్ సైడ్, విద్యానగర్, వాటర్ ట్యాంక్ బ్యాక్ సైడ్ మీదుగా సాగి విష్ణుపురి



మూడు సింహాల విగ్రహం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎంఎల్ఎ వినయ్ భాస్కర్ కాంగ్రెస్ పార్టీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం లేక ప్రజల్లో తాము ఎక్కడ చులకన అవుతామనే ఉద్దేశంతో నాపై కుట్రలు కుతంత్రాలు చేస్తున్నాడనారు. నాపై ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు, కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేల నన్ను ధైర్యంగా ఎదుర్కొనలేక నా క్యారెక్టర్ అషాషినేషన్ చేయడానికి బిఆర్ఎస్ నాయకులు కుళు ్ళ కుతంత్రాలు చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ గాలి వీస్తుందని, ఈ గాలిలో బిఆర్ఎస్ పార్టీ కొట్టుక పోతుందనీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నెలలోపే సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తాం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ అంకుష్, ఆరూరి సాంబయ్య, మహిళా నాయకురాలు నాగపురి లలిత గౌడ్, డివిజన్ అధ్యక్షుడు పోగుల సంతోష్, ఇప్ప శ్రీకాంత్, ఐఎన్టీయూసీ జిల్లా అద్యక్షుడు కూర వెంకట్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, ఎస్సి డిపార్టుమెంటు జిల్లా అద్యక్షులు డాక్టర్ పి. రామకృష్ణ, గుంటి స్వప్న, ఫ్రాన్సిస్ రెడ్డి, ఇన్నా రెడ్డి, సమ్మయ్య, ఎంవి రాజు, మానస, మాడు క్రాంతి, భరత్, నవీన్, సలీం, సందీప్, రాకేశ్, శంకర్, నసీం బాబా తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న తోటి మిత్రునికి ఆర్థిక సహాయం

**చెన్నారావుపేట, అక్టోబర్ 26, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన ఎడ్ల రమేష్ బ్రెయిన్ క్యాన్సర్ తో బాధపడుతూ పదిహేను రోజుల క్రితం వరంగల్ లోని హాస్పటల్ లో సర్జరీ చేయించుకుని ఇంటికి చేరుకోవడంతో ఆ విషయాన్ని తెలుసుకున్న అతని పాఠశాల మిత్రులు రమేష్ ను పరామర్శించి తమ వంతు సహాయంగా రూపాయలు



26500 వారి కుటుంబానికి అందించి, మనో ధైర్యాన్ని కల్పించారు. పరామర్శించిన వారిలో మిత్రులు చింతకాయల లక్ష్మీనారాయణ, మండల మల్లయ్య, నాంపల్లి శ్రీనివాస్, లక్క స్వామి, ఒంటరి రాములు, మజ్జిగ కుమారస్వామి, మొగులాజి ఈశ్వర్, దూపటి రమేష్, జన్ను ప్రభాకర్, కట్టయ్య తదితరులు వున్నారు.

## పొన్నాల లక్ష్మయ్యని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**జనగామ, అక్టోబర్ 26, మనం న్యూస్ :** జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యని మర్యాదపూర్వకంగా కలిసి సమావేశమైనారు.

(ఫోటో 26 వరంగల్ 2)

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ వార్డు సభ్యులు సిలివేరు శ్రీధర్

### -పార్టీలోకి ఆహ్వానించిన విశ్రాంత ఐపిఎస్ అధికారి



**వర్ధన్నపేట, 26 అక్టోబర్, మనం న్యూస్ :** అధికార పార్టీ బిఆర్ఎస్ పార్టీకి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. వర్ధన్నపేట పట్టణానికి చెందిన మాజీ వార్డ్ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు సిలివేరు శ్రీధర్ ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం వర్ధన్నపేట పట్టణంలో విశ్రాంత ఐపిఎస్ అధికారి, కాంగ్రెస్ నాయకులు కేఆర్ నాగరాజు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను తెలియపరుస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఫిరంగి గడ్డలో మాజీ వార్డ్ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు సిలివేరు శ్రీధర్ ఆధ్వర్యంలో వడ్డెర కాలనీకి చెందిన పలువురు నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి నాగరాజు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్, కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, పూర్వ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, పూర్వ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, నాయకులు పోశాల వెంకన్న, మహ్మద్ అక్బర్, గుంటి కుమారస్వామి, చిదురాల కుమారస్వామి, మహ్మద్ అఫ్సర్, మైస సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి రూ.85 వేలు ఆర్థిక సాయం

**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 26, మనం ప్రతినిధి :** మృతుని కుటుంబానికి రూ. 85 వేలు ఆర్థికసాయం అందించి చిన్ననాటి మిత్రులు అండగా నిలిచారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన ఆకుల రాంబాబు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇటీవలె మృతి చెందాడు. కాగా ఈ విషయం తెలుసుకున్న అతనితో చదువుకున్న 2003-2004 బ్యాచ్ పదవ తరగతి మిత్రులు గొప్ప హృదయంతో చేయి చేయి కలిపారు. ఆపదలో ఉన్న మిత్రుని కుటుంబాన్ని ఆదుకోవాలని ఎవరికి తోచినంత వారు ఆర్థిక సహకారం అందించారు. మొత్తం రూ. 85 వేలు వసూలు కాగా గురువారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలిపారు. రూ. 85 వేలు ఆర్థికసాయం అందించి, అన్నివిధాలా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు నాగపురి వెంకటేష్ గౌడ్, పెరుమాండ్ల రాజు, తౌటం నవీన్, మామిడాల శ్రీనివాస్, దాసారపు నరేష్, తూటిచర్ల రాజేందర్, కిరణ్, గోపగాని మహేష్, అనుప మహేష్, మొలుగూరి కుమార్, పల్లవేన కుమార్, జంగపెల్లి శ్రీధర్, సాదవిజయ్, రుద్రవీణ కుమార్, కొర్రి సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

## భీమదేవరపల్లి మండలంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ ప్రచారం



**భీమదేవరపల్లి, అక్టోబర్ 26, మనం న్యూస్ :** భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్, హుస్నాబాద్, హుజురాబాద్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ మాజీ మంత్రి  పెద్దిరెడ్డి,హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, బీఆర్ఎస్ యువ నేత వొడితల ఇంద్రనీల్ తదితరులు కొత్తకొండ, చంటయ్యపల్లి, ధర్మారం, రసూల్ పల్లె, మల్లారం, వీర్లగడ్డ తండా లలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్, హుస్నాబాద్, హుజరాబాద్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ మాజీమంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో ఎలకతుర్తి మండలం వీరనారాయణపుర్ గ్రామంలోని 30 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్, మాజీమంత్రి పెద్దిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఎమ్మెల్యేగా గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

### -జడ్పిటిసి జోరుక సదయ్య



**మొగుళ్లపల్లి, అక్టోబర్ 26, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని పర్లపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పర్లపల్లి లో భూపాలపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి కి మద్దతుగా జడ్పిటిసి జోరుక సదయ్య ఇంటింట ప్రచారం నిర్వహించారు. ప్రచార అనంతరం జడ్పిటిసి జోరుగా సదయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి ప్రజలకు ఎంతో మేలు జరిగిందని  రానున్న రోజుల్లో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని తెలంగాణలో ఏర్పరచుకుంటే జరిగిన అభివృద్ధి కంటే ఇంకా 100 రెట్లు తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేయొచ్చని సిరిసంపదల గల మన రాష్ట్రాన్ని మనమే కాపాడుకోవాలని లేనియెడల మన పిల్లల  భావితరాల భవిష్యత్తు సర్వనాశనం అవుతుందని భారత రాష్ట్ర సమితి మేనిఫెస్టో ప్రతి ఇంటి గడపకు చేరవేయడం జరిగిందని  రానున్న రోజుల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారత రాష్ట్ర సమితి భూపాలపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా గండ్ర వెంకటరమణ రెడ్డినీ భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## శుభకార్యానికి హాజరైన ఎమ్మెల్యే నన్నపునేని



**వరంగల్ మట్టెవాడ, అక్టోబర్ 26, మనం న్యూస్ :** వరంగల్ గిర్మాజీపేటలోని గుజరాతి సమాజ్ హాల్ లో ఉద్యమకారులు, బిఆర్ఎస్ నాయకులు, ఓ సిటీ అధ్యక్షులు జోగు చంద్రశేఖర్ కోడలు శ్రీమంత వేడుకకు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట ముఖ్య నాయకులు ఉన్నారు

# కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా

**టేకుమట్ల, అక్టోబర్ 26, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని సుబ్బక్క పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు మామిడి తిరుపతి తన ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు గురువారం తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు మామిడి తిరుపతి తన



రాజీనామా సందర్భంగా మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో గ్రామస్థాయి మండల స్థాయి జిల్లా స్థాయి వరకు అనేక హోదాల్లో పని చేశానని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఏ పిలుపునిచ్చిన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేస్తూ తమ వంతు కృషి చేశానని, గతంలో నుంచి ఏ పార్టీలోకి వెళ్లకుండా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ ఉన్నానని, సీనియర్ నైనా నాకు పార్టీలో ప్రస్తుతం కొనసాగుతున్న కొందరు వ్యక్తులు సముచిత స్థానం కల్పించకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ పార్టీపరమైన వ్యవహారాలకు కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా వ్యవహరిస్తున్నారని అందుకుగాను పార్టీని వీడుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు మామిడి తిరుపతి ఆవేదన వ్యక్తం చేశారు. తన రాజకీయ వరమైన భవిష్యత్తుపై త్వరలోనే వెల్లడిస్తానని ఆయన అన్నారు.

# మేడిగడ్డ బ్యారేజీ దుర్ఘటన పై విచారణ చేపట్టాలి

**-మేడిగడ్డ బ్యారేజి వంతెన కుంగుబాటు సంఘటనపై తక్షణమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు  విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి**

**-బిఎస్పి కాటారం మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు డిమాండ్**



**కాటారం, అక్టోబర్ 26, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్షల కోట్లు వెచ్చించి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మాణం చేసిన మేడిగడ్డ ప్రాజెక్టు మేడిపండు చందంగా మారిందని ఆయన అన్నారు.మేడిగడ్డ ప్రాజెక్ట్ ప్రపంచంలోనే పెద్ద ప్రాజెక్ట్ అని ప్రజలకు మాయ మాటలు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, లక్షలాది ఎకరాలకు సాగు నీరు మరియు ప్రజలకు తాగునీరందించి తెలంగాణను సస్య శ్యామలము చేస్తుందని గొప్పలు చెప్పిన తెలంగాణ రాష్ట్ర మఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర మంత్రులు రామారావు, హరీష్ రావులు కాంట్రాక్టుదారుల నుండి కోట్లాది రూపాయల కమిషన్స్ దండుకోని సరైన పర్యవేక్షణ చేయకపోవడంతో, ఇదే అదునుగా కాంట్రాక్టుదారులు ప్రాజెక్ట్ నిర్మాణంలో నాసిరకం నిర్మాణా సామాగ్రి వాడి లోపభూయిష్టమైన డిజైనింగ్ లో ప్రాజెక్టు నాణ్యతకు తిలోదకాలివ్వడంతో, గతంలో వర్షాలకు బాహుబలి మోటార్స్ నీట మునిగి లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని, అదేవిధంగా పలిమేల మండలం ముంపుకు గురికావడం జరిగింది, మేడిగడ్డ బ్యారేజి లోకి ఎక్కువ నీరు రావడంతో ముందస్తు హెచ్చరికలతో దశాలవారీగా గేట్లు ఎత్తవలసి ఉండగా ఒక్కసారి మొత్తం గేట్లు ఎత్తడంతో రెండు వందల అరువై ఒక్క గొర్రెలు కొట్టుకుపోవడము జరిగింది, బ్యాక్ వాటర్ ద్వారా రైతులు పండించే పంటలకు నష్టం వాటిల్లుతుంది, నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం అందిచాలని లేని పక్షములో బిఎస్పి ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామని తెలియజేసారు మూడు రోజుల క్రితం 18 వ నంబర్ పిల్లర్ నుండి ఇరవైవ నంబర్ పిల్లర్ వరకు వంతెన కృంగి పోవడంతో వంతెన భవిష్యత్ ప్రశ్నర్ధకంగా మారిందని బిఎస్పి మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు ఆవేదన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజి వంతెన కుంగుబాటుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాటు కాంట్రాక్ట్ దారులు నైతిక బాధ్యత వహించాలని బహుజన్ సమాజ్ పార్టీ కాటారం మండల శాఖ తరుపున బొడ్డు రాజబాబు డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ గూటికి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్‌రెడ్డి

**శాయంపేట, అక్టోబర్ 26, మనం న్యూస్ :** పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. శాయంపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీనివాస్‌రెడ్డికి కండువా కప్పి భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ఆహ్వానించారు. శ్రీనివాస్ రెడ్డి వెంట సాధనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ లావుడ్య వెంకటేశ్‌తోపాటు పలు గ్రామాలకు చెందిన మరో 200మంది బీఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతూ%శా% పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ మోసకారి పార్టీ అని భావించి, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన గండ్ర వెంకటరమణ రెడ్డిని గెలిపిస్తే, బీఆర్ఎస్ పార్టీకి వెళ్లాడని ఆరోపించారు. గండ్ర వెంకటరమణారెడ్డి భూపాలపల్లి ఎమ్మెల్యేగా ఉండి శాయంపేట మండలంలోని గ్రామాలకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. ఎమ్మెల్యే తన ఆయిల్ ఫామ్ నుండి మొక్కలను భూపాలపల్లి నియోజకవర్గ రైతులకు అధిక ధరలకు ఇస్తూ, రైతులను నిండా ముంచుతున్నారని శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. భూపాలపల్లిలో గండ్ర సత్తన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని, అందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎస్సార్ వెంట శాయంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మండల మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చల్ల చక్రపాణిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సాఫ్ట్ వేర్ ఇంట్లో తేనేటి విందు స్వీకరించిన ఎమ్మెల్యే నరేందర్

**వరంగల్ టౌన్, అక్టోబర్ 26, మనం న్యూస్ :** వరంగల్ కొత్తవాడకు చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి కట్ల వెంకటేష్ ఆహ్వానం మేరకు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కొత్తవాడలోని వారి నివాసానికి వెళ్లి తేనేటి విందు స్వీకరించారు. ఈ సందర్భంగా కట్ల



వెంకటేష్ కుటుంబ సభ్యులు కట్ల స్వామి, విజయ, సోదరుడు రాజేష్ తో ఎమ్మెల్యే కాసేపు ముచ్చటించారు.

# బిఆర్ఎస్ బిజెపి పార్టీలను ప్రజలు తరిమికొట్టాలి

**-మావోయిస్టు పార్టీ వెంకటాపురం ఏరియా కమిటీ కార్యదర్శి సుధాకర్ పేరిట లేఖ**

**వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 26, మనం న్యూస్ :** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలంతా టిఆర్ఎస్ బిజెపి పార్టీలకు తగిన గుణపాఠం చెప్పి, వారిని తరిమికొట్టాలని మావోయిస్టు పార్టీ వెంకటాపురం ఏరియా కమిటీ కార్యదర్శి సుధాకర్ పేరిట గురువారం సోషల్ మీడియాలో లేఖ విడుదలైంది. ఈ లేఖలో ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై సమావేశ నాయకులు ఘాటుగా విమర్శించారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ టిఆర్ఎస్ పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీలు ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాయని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్నాళ్ళ ప్రజల మౌలిక అవసరాలను గాలికి వదిలేసిందని విమర్శించారు. అధికారం సాధించడమే ప్రధాన లక్ష్యంగా ప్రజల రాజకీయ వెనుకబడుతనాన్ని ఆసరాగా చేసుకుని టిఆర్ఎస్ బిజెపి పార్టీలు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాయన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం, కులం, మతం వంటి వాటిని ఉపయోగించుకుంటున్నాయని ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ప్రజల మౌలిక అవసరాలు ఏమాత్రం తీర్చకుండానే మూడోసారి మళ్లీ అధికారంలోకి రావడానికి ప్రయత్నాలు చేస్తుందన్నారు. గత పది సంవత్సరాలుగా ఆదివాసులు సాగుచేసుకుంటున్న భూములను సామ్రాజ్యవాదులతో తొత్తులుగా మారిన ప్రభుత్వం హరితహారం, అభయారణ్యం పేరుతో భూములను అటవీ అధికారులతో దాడులు చేయించి లాక్కునే ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో కొన్ని కొన్నిచోట్ల పోడు భూములకు పట్టాల పేరుతో నామమాత్రంగా భూములను పంచుతూ ఆదివాసీలను ఏం మారుస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలుగా వాడుకుంటున్నాయని విమర్శించారు. ఆదివాసీలు సాగు చేసుకుంటున్న కోడి భూములన్నిటికీ పట్టాలి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తమది రైతు ప్రభుత్వం అని చెప్పుకునే బిఆర్ఎస్ పార్టీ రైతుబంధు పథకం పెట్టి ధరణి పోర్టల్ పేరుతో ఉన్న భూములన్నీ భూస్వాములకే పట్టాలు చేసి, వారికే లబ్ధి చేకూర్చాయని అన్నారు. రైతుల పండించిన వరి పంటను తాలు, తడిచింది అనే పేరుతో ఇంతకు 25 కేజీలకు పైగా తరుగు తీస్తూ రైతులను తీవ్రంగా నష్టాలపాలు చేసిందని విమర్శించారు. ఈ కారణంగానే అనేకమంది రైతులు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. వెంకటాపురం వాజేడు మండలాల్లోని కలిపాక, తిప్పాపురం, కొత్త గుంపు, ముత్తారం, పెంకెవాగు, కర్రే వానిగుప్ప, వంటిమామిడి, బొల్లారం, దూల పురం పెనుగోలు వంటి గ్రామాల్లో చెరువులను నీరు రాకుండా చేసి, కుంటల్లోకి నీరు చేరకుండా చేసి కరువు ఏర్పడే విధంగా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, క్రమేపి వారిని వ్యవసాయానికి దూరం చేసే పరిస్థితులు కల్పిస్తోందని ఆరోపించారు. అటువైపు ప్రాంతాల్లోని ఆదివాసీలను పోలీసులు ఇన్ ఫార్మర్ల నిపంతో చిత్రహింసల గురిచేసి అక్రమ కేసులు బనాయించి రోజుల తరబడి స్టేషన్ల చుట్టూ తిప్పుకుంటున్నారని, అక్రమంగా జైల్లో బంధిస్తున్నారని, మరికొందరిని మావోయిస్టులకు ఇకపై సహకరించమంటూ తాసిల్దారుల సమక్షంలో బైండోవర్ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఆసరా, రైతుబంధు, దళిత బంధు ఇస్తామని చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నాయన్నారు. ఈ పథకాలు కేవలం ప్రభుత్వ అనుకూల వర్గాలకు, దోపిడి దారులకు లబ్ధి చేకూరుతున్నాయి తప్ప పేద ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడటం లేదని విమర్శించారు. అన్యాయాలను ఎదిరించే వారిపై ఉప కేసులు పెడుతూ జైళ్ళ పాలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణలో రానున్న ఎన్నికల్లో ప్రధానంగా టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీ ఉండగా అధికారం కోసం బిజెపిని ప్రధాన పోటీగా దింపి ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ లాభపడాలని చూస్తోందని విమర్శించారు. టిఆర్ఎస్, బిజెపిల మధ్య లోపాయకారి ఒప్పందం జరిగిందని ఆరోపించారు. జల్, జంగిల్, జమీన్ నినాదంతో ప్రజలంతా విప్లవాత్మక పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఎన్నికల్లో టిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నిలదీయాలనీ పిలుపునిచ్చారు.

# ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతా

**-నిజాయితీతో పని చేస్తా... స్టేషన్ ఘనపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి**




**ధర్మసాగర్, అక్టోబర్ 26, మనం న్యూస్ :** ఓట్లు కోసం హామీలు ఇస్తున్న కాంగ్రెస్ పార్టీని నమ్మవద్దని, ఆ పార్టీని గ్రామాల్లోకి రాకుండా తరిమికొట్టాలని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. గురువారం ధర్మసాగర్ మండలంలోని రాయగూడెం, తాటికాయల, కరుణాపురం గ్రామాల్లో ఆత్మీయ సమావేశాలు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ , బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ప్రజల్లో కనబడని కాంగ్రెస్ పార్టీ నేతలు, ఓట్ల కోసం అరచేతిలో వైకుంఠం చూపెడుతూ గ్రామాల్లోకి వస్తున్నారని, ఆ పార్టీ నేతల మాయమాటలు నమ్మవద్దని ఆయన అన్నారు. దేశంలో వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్, బిజెపి పార్టీలు ప్రజా సంక్షేమాన్ని, విస్మరించి పరిపాలన చేస్తున్నాయ నిజి ఆయన విమర్శించారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల నేతలకు చిత్తశుద్ధి ఉంటే ఆయా రాష్ట్రాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఏమిటో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలపాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు, దళిత బంధు పథకాలను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ పార్టీ నేతలు రెండు రోజుల క్రితం కేంద్ర ఎన్నికల సంఘానికి వినతి పత్రం అందించిందని ఆయన ఆరోపించారు. ప్రజా సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్న కాంగ్రెస్ పార్టీ, రైతు, దళిత వ్యతిరేక పార్టీ అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి గ్యారెంటీ లేదని, ఇచ్చిన హామీలు ఎలా అమలు అవుతాయని ఆయన ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, రైతు బీమా, ఎకరాకు10 వేల రూపాయల పెట్టుబడి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకాలతో పాటు, వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళ, బోదకాలు, బీడీ గీత కార్మికులకు పింఛన్లు అందిస్తూ అన్ని వర్గాల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని ,ఆ ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గతంలో తాను మంత్రిగా ఉన్న సందర్భంలో ప్రతి గ్రామానికి ,బిటి రోడ్లు పాఠశాల భవనాలు, ప్రహరి గోడల నిర్మాణాలు, తాగునీటి సౌకర్యాలతో పాటు గ్రామాల అభివృద్ధికి కృషి చేశానని ఈ సందర్భంగా కడియంశ్రీహరి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు ,మీ ఆశీస్సుల కోసం ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని కడియం శ్రీహరి అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం నీతి, నిజాయితీగా పనిచేస్తానని గ్రామాల్లో దళిత బందు, గృహలక్ష్మి పథకాలు అందిస్తానని ఆయన తెలిపారు. తాటికాయల గ్రామంలో దళితుల నివేషణ స్థలాల కోసం ప్రభుత్వ పరంగా నైనా లేదా, అవకాశాన్ని బట్టి భూమి కొనుగోలు చేసి దళితులకు కాలనీ నిర్మించడానికి తన వంతు కృషి హామీ ఇచ్చారు. ప్రజలందరూ నిండు మనసుతో, ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు. సమావేశంలో ధర్మసాగర్ మండల జెడ్పిటిసి సభ్యురాలు పిట్టల శ్రీలత,ప్రాథమిక వ్యవసాయ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షుడు మునిగాల రాజు, రాయగూడెం సర్పంచ్ మొగిలి, తాటికాయల సర్పంచ్ పెసరు రమేష్, కరుణపురం సర్పంచ్ కలకోట అనిల్, మాజీ ఎంపీపీలు రాజు గారి రఘు, రాజారపు యాదగిరి, నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రానుంది
## స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర



**చిల్పూర్, అక్టోబర్ 26, మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఆ పార్టీ స్టేషన్గన్పూర్ నియోజకవర్గ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. మండలంలోని ఫతేపూర్, నష్కల్ గ్రామాలలో గురువారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోలోని 6 గ్యారంటీ పథకాల ద్వారా గడపగడపకు పథకాలను వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లడం జరుగుతుందని ఆమె అన్నారు. తద్వారా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు చేసింది శూన్యమని ఆమె అన్నారు. 2024 నుండి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడమే తరువాయని, అనంతరం తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లడం ప్రజలందరూ చూస్తారని ఆమె స్పష్టం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్టేషన్గన్పూర్ నియోజకవర్గ ఎలాంటి అభివృద్ధి చెందలేదని తద్వారా ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గడ్డమీద సురేష్, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు యాదవ రెడ్డి, మండల బీసీసీ అధ్యక్షులు బాలరాజు, పిఎసిఎస్ డైరెక్టర్ ఇమ్లా నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు శోభ, ఉపాధ్యక్షురాలు సుప్రియ, మహిళా అధ్యక్షురాలు గాజుల రజిని, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు రవి, రాజు, మదన్, బాలరాజు, తిరుపతి, రామ్ లాల్, వెంకట్ రామ్, హుస్సేన్, భాస్కర్, రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ లీగల్ సెల్ కన్వీనర్‌గా మహేందర్

**కమాన్ పూర్ అక్టోబర్ 26 మనం న్యూస్ :** కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన ఇరుగురాల మహేందర్ ని మండల బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ అడ్వైజర్/ ఇంచార్జ్ గా నియమించడం జరిగింది.మంథని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు గురువారం వారిని నియమించి, బీఆర్ఎస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందజేశారు. నియామకం పట్ల ఇరుగురాల మహేందర్ సంతోషం వ్యక్తం చేస్తూ, జెడ్పీ చైర్మన్ పుట్ట మధు కి, మండల ప్రజాప్రతినిధులు, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షుడు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి,, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గడప కృష్ణమూర్తి, మండల కో ఆప్షన్ మెంబర్ ఎండీ. ఇంతియాజ్, నాయకులు ఇనగంటి రామారావు, పెండ్లి నారాయణ, బొమ్మగాని అనిల్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘన్‌పూర్‌లో కడియం శ్రీహరిని ఓడిస్తాం

**-దళిత ద్రోహి...**
**అరాచక పాలన**
**-టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం నాయకులు ఎస్‌కె రాజు**



**స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 26, మనం న్యూస్ :** రానున్న శాసనసభ ఎన్నికలలో టిడిపి అభ్యర్థిని నిలబెడతామని కడియం శ్రీహరిని తప్పకుండా ఓడిస్తామని టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం నాయకుడు ఎస్.కె రాజు అన్నారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి అని చెప్పుకుంటున్నా కడియం శ్రీహరి ఏమి అభివృద్ధి చేశాడో చెప్పాలని 10 సంవత్సరాలు నియోజకవర్గానికి దూరమైన ఆయన ఎప్పుడు అభివృద్ధి చేశాడు ఉపముఖ్యమంత్రిగా శాసనమండలి సభ్యునిగా ఎంపీగా పనిచేసిన అతను నియోజకవర్గానికి రాలేదని రాజయ్య కడియం శ్రీహరి ల మధ్య ఉన్న విభేదాలతో నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారని ఆయన తీవ్రంగా విమర్శలు చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు నాయుడు హయాంలో జరిగిన దేవాదుల ఎత్తిపోతల పథకం మల్లన్న గండి నియోజకవర్గం లోని ఆర్టీసీ బస్టాండు మరియు జూనియర్ కళాశాల మోడల్ కాలనీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల గ్రామాలలో వేసిన బీటీ రోడ్లు సిసి రోడ్లు వాటర్ ట్యాంకులు అదనపు పాఠశాల గదులు తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అంటూ వారు తెలిపారు. భారత రాష్ట్ర సమితిలో చేరిన తర్వాత మీరు చేసిన అభివృద్ధి ఏమిటో రాజయ్య. కడియం శ్రీహరి వివరించాలని లేదంటే రానున్న ఎన్నికలలో తప్పకుండా ఈ నియోజకవర్గ ప్రజలు బుద్ధి చెబుతారని ఆయన తీవ్రంగా విమర్శించారు.ఘన్పూర్ లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి తప్పకుండా ఎన్నికలలో నిలబెడతారని ఈ ప్రాంత ప్రజలకు తెలుగుదేశం ఏమీ కొత్త కాదని అభివృద్ధి చేసిన ఘనత మాకే ఉంది గనుక తప్పకుండా ఈ ప్రజల దగ్గరికి వెళ్లి మేము ఓట్లు అడుగుతామని ఇప్పుడున్న. అభ్యర్థులకు ఓట్లు అడిగే అర్హత లేదంటూ ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ నాయక్. ఎస్సీ ఎస్టీ సెల్ జనగామ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయకులు ఎడ్ల మల్లేష్ రామచంద్రయ్య వీరు నాయక్. లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# బాలసాని వెంటే మేమంతా...!!

**-జడ్పీటిసి తో సహా ఆరుగురు సర్పంచులు, ఒక ఎంపీటీసీ కాంగ్రెస్ లో చేరిక,,!!**
**-కాంగ్రెస్ లోకి సాదరంగా ఆహ్వానించిన బాలసాని, చిడం మోహన్ రావు**



**వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 26, మనం న్యూస్ :** మండల బిఆర్ఎస్ పార్టీలో అంతర్మధనాలు ప్రారంభమయ్యాయి. మండలానికి చెందిన ఖమ్మం మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆయన ప్రభావం మండలంలోనూ కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం మొదటిసారిగా వెంకటాపురం వచ్చి ఆయనను చర్ల వెంకటాపురం వాజేడు మండలాలకు చెందిన ఆయన అనుచరులతోపాటు, ఆయా మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు సైతం వచ్చి కలిసి వెళ్లారు. బాలసాని కాంగ్రెస్ పార్టీలోకి రావడంతో భద్రాచలం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ మరింత బరబడిందని ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ నాయకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గురువారం బాలసాని సోదరుడి స్వగృహంలో మండలానికి చెందిన పలువురు టీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులు బాలస్వామి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి బాలసాని లక్ష్మీనారాయణ, చిడం మోహన్ రాములు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వెంకటాపురం జడ్పీటిసి పాయం వెంకటరమణ తో పాటు, మరికాల సర్పంచ్ వాసం సత్యవతి, బెస్తగూడెం సర్పంచ్ చిదేం లాలి బాబు, ఉప సర్పంచ్ మంచేర్ల బిక్షపతి, బీసీ మర్రిగూడెం సర్పంచ్ అట్టెం సత్యవతి, ఉప సర్పంచ్ గార ఝాన్సీ రాణి, నూగురు సర్పంచ్ ఇండ్ల లలిత, మొర్రవాని గూడెం సర్పంచ్ మడకం సారయ్య, రాచపల్లి సర్పంచ్ సర్లం సమ్మయ్య, బర్లగూడెం ఎంపీటీసీ కుర్సం సమ్మక్క బిఆర్ఎస్ నాయకులు గాంధర్ల నాగేశ్వరరావు, తోట శ్రీను, బాలసాని శ్రీనివాసరావు తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. తమకు రాజకీయ బిక్ష పెట్టిన బాలసాని వెంటే రామంత ఉంటామని ఈ సందర్భంగా పార్టీలో చేరిన ప్రజాప్రతినిధులు, నాయకులు తెలిపారు.

# ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను రైతులు నిలదీయాలి

**-చెన్నారావుపేట మండల ఎన్నికల ఇన్చార్జి, రాష్ట్ర రైతు బంధు సమితి డైరెక్టర్ రాయుడు రవీందర్ రెడ్డి**
**-కాంగ్రెస్ నాయకుల దిష్టిబొమ్మలు దగ్ధం**



**చెన్నారావుపేట, అక్టోబర్ 26, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండల కేంద్రంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర రైతుబంధు సమితి డైరెక్టర్ రాయుడు రవీందర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు రైతు బంధు పథకాన్ని ఆపాలని ఎన్నికల కమిషన్ కు వినతి పత్రం అందించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రైతులకు అందె పెట్టుబడి సహాయాన్ని ఆపాలనడానికి కాంగ్రెస్ నాయకులకు సిగ్గుందా అని ప్రశ్నించారు. గ్రామాల్లో ఓట్ల కోసం తిరుగుతున్న కాంగ్రెస్ నాయకులను అడుగడుగున రైతులు నిలదీయాలని చెప్పారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ రైతుబంధు అమలు చేయట్లేదని తెలంగాణలో అమలు చేస్తున్న రైతుబంధు తమకు ఓటమి కలుగుతుందని భయంతో సీఎం కేసీఆర్ రైతులకు అందిస్తున్న పెట్టుబడి సాయం ఆపాలని చూస్తున్నారని అన్నారు. అనంతరం మండల కేంద్రంలో టిఆర్ఎస్ నాయకులఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను తగలబెట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి పత్తి నాయక్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు రఫీ, మండల రైతు బంధు సమితి కన్వీనర్ బుర్రి తిరుపతి, జిల్లా రైతు కోర్నేటర్ తుట్టి శ్రీనివాస్, సర్పంచ్ మల్లయ్య, మాజీ జెడ్పీటిసి రామ్‌రెడ్డి, మండల యూత్ కన్వీనర్ కృష్ణ చైతన్య, అమీనాబాద్ పిఏసిఎస్ చైర్మన్ మురారి రవి, క్లస్టర్ బాధ్యులు వీరారెడ్డి, బద్దు నాయక్, సర్పంచ్ సమ్మునాయక్, మండల కో ఆప్షన్ సభ్యులు గాఫ్ఫర్, గ్రామ కన్వీనర్ కుసుమ నరేందర్ యూత్ కన్వీనర్ ముడు రమేష్, రాజేందర్ గ్రామ పార్టీ అధ్యక్షులు సాంబయ్య, దొగల రాజ్‌కుమార్, గుగులోతు రాజు, సాదు నర్సింహా, నర్మెట్ట సాంబయ్య, పాల్గొన్నారు.

## మాణిక్ రావు ఠాక్రే, రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మల దగ్ధం



**మొగుళ్లపల్లి, అక్టోబర్ 26, మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాల నిలిపివేతకు కాంగ్రెస్ పార్టీ కుట్ర చేసిందని, అందులో భాగంగానే దళిత బంధు, గిరిజన బంధు, బీసీ బంధు, రైతుబంధు, గృహలక్ష్మిలాంటి పథకాలను నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జి మాణిక్ రావు ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ మోటే ధర్మన్న నేతృత్వంలో వారి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి జడ్పిటిసి జోరుక సదయ్య, ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగారావులు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. రైతుల కోసం, దళితుల కోసం, గిరిజన మైనార్టీల కోసం, బీసీల కోసం, ఇండ్లు లేని నిరుపేద కుటుంబాల కోసం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకాలను నిలిపివేయాలని అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు బంగాళాఖాతంలో కలపాలని వారు పిలుపునిచ్చారు. పేదల సంక్షేమమే ఎజెండాగా పనిచేస్తూ..సబ్బండ వర్గాల అభివృద్ధిని ఆకాంక్షిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కరాబు మలహల్ రావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

**- వైస్ ఎంపీపీ పోలింగ్ రాజేశ్వర్ రావు**

**మొగుళ్ళపల్లి, అక్టోబర్ 26, మనం న్యూస్ :** ప్రస్తుతం ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వైస్ ఎంపీపీ పోలినేని రాజేశ్వర్ రావు అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో మొగుళ్లపల్లి మండల వైద్యాధికారిణి డాక్టర్ పోరండ్ల నాగరాణి ఆదేశాల మేరకు సబ్ సెంటర్ డాక్టర్ రాణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, డయేరియా లాంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డాక్టర్ల సూచనల మేరకు వేడివేడి ఆహార పదార్థాలను మాత్రమే తినాలని, కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఈగలు దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు వహించాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 52 మందికి వైద్య పరీక్షలు చేసి, ఇద్దరు జ్వర పీడుతులను గుర్తించి వారి రక్తనమునాలను సేకరించడం జరిగిందని డాక్టర్ రాణి తెలిపారు. అనంతరం గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బందిచే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ వెంకటస్వామి, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, ఏఎన్ఎం షబేదా, ఆశ వర్కర్లు భారతి, కృష్ణవేణి, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఎన్నికల ఖర్చుకు సాయమందించిన చిన్నారి

**- తాను దాచుకున్న రూ. 5 వేలు ఎమ్మెల్యే నరేందర్ కు అందజేత**



**వరంగల్ టౌన్, అక్టోబర్ 26, మనం న్యూస్ :** ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వానా వరంగల్ తూర్పు నియోజకవర్గ అభివృద్ధిలో తనదైన మార్క్ వేసిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కు చిన్నపిల్లల నుండి పెద్దవాళ్ల వరకు తన గెలుపుని కాంక్షిస్తూ మద్దతుగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా రాజశ్రీ గార్డెన్స్ లో జరిగిన ఓ సమావేశానికి 39 వ డివిజన్ కు చెందిన చిన్నారి జుబేరియా వచ్చి తాను దాచుకున్న డబ్బులు 5 వేల రూపాయలను ఎమ్మెల్యే ఎన్నికల ఖర్చు కోసం అందించి ఎమ్మెల్యే గెలుపులో భాగస్వామ్యం అవ్వాలని తాను ఈ 5 వేలు అందిస్తున్నానని, రాబోవు రోజుల్లో ఎమ్మెల్యే నరేందర్ మరోమారు గెలిచి మంత్రిగా రావాలని చిన్నారి జుబేరియా కోరుకుంది. ఎమ్మెల్యే నరేందర్ గెలుపును కాంక్షిస్తూ నియోజకవర్గంలో ఇప్పటికే చాలా సంఘాలు వ్యాపార వాణిజ్యాలు తమ పూర్తి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానాలు చేయడం తెలిసిందే. ప్రజల ఆదరాభిమానాలకు వారు చూపిస్తున్న ప్రేమకు చిన్నారి అందించిన సాయానికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యే నరేందర్ సంతోషాన్ని వ్యక్తం చేశారు

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి చేరిక



**పాలకుర్తి, అక్టోబర్ 26, మనం న్యూస్ :** మండలం లోని తిరుమలగిరి గ్రామ సర్పంచ్ బక్క పుల్లయ్య ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో గురువారం చేరారు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లో పొన్నం యాకయ్య, మహేందర్, బొల్ల యాకయ్య, గాదరి నర్సయ్య, నర్సింగం, ఈర్ల మహేష్, బిక్షపతి తదితర నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కోతి రాజు, లింగంపల్లి అశోక్, ఉప్పునూతల స్వామి, పోషబోయిన రవి, ఈర్ల పర్శరాములు, బక్క రాజు, కేర్ల రాజు, గాదరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు

## జనగామలో కొమ్మూరి ప్రచారం



**జనగామ, అక్టోబర్ 26, మనం న్యూస్ :** జనగామ పట్టణ కేంద్రంలో రైల్వే స్టేషన్ నుండి బస్టాండ్ వరకు ఇరువైపులా వ్యాపార వర్తకులతో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆప్యాయంగా అందరినీ పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రచారం నిర్వహించారు.

# భూపాలపల్లిలో రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి దిష్టిబొమ్మలు దహనం



**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 26, మనం ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ నేతలు రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల దిష్టి బొమ్మల దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ బుర్ర రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులను ఆదుకోవాలని రైతులను రాజు చేయాలనే ఉద్దేశ్యంతో, రైతు రాజ్యమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం గత 6 సంవత్సరాల నుండి సుమారు రూ.80 వేల కోట్లు రైతుల ఖాతాల్లోకి జమచేయడం జరిగింది. అందులో భాగంగా 9వ విడత రైతుబంధు నిధులను ఈ నవంబర్ లో జమ చేయడానికి కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం జరిగింది. కానీ రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీ పెద్దలు రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు రైతు బంధు నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయొద్దంటూ తెలంగాణ రైతుల పట్ల చిత్త శుద్ధి లేకుండా బుధవారం ఈసీకి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు వ్యతిరేకంగా వారు చేసిన ఈ పనిని నిరసిస్తూ దిష్టిబొమ్మలు దహనం చేసినట్లు చెప్పారు. రైతులకు వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ కు రాబోయే ఎన్నికలలో తెలంగాణ ప్రజలు తగ్గిన గుణపాఠం చెబుతారని అన్నారు. రైతులపై మోసపూరితమైన కుట్ర చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతు కండ్లలో ఆనందం చూడలేక ఈసీ కి ఫిర్యాదు చేయడం దారుణమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ సెగ్గం వెంకటరాణి సిద్దు, వైస్ ఛైర్మెన్ కొత్త హరిబాబు, పార్టీ నాయకులు, యువజన నాయకులు, రైతులు, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి





**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 26, మనం ప్రతినిధి :** స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలను సమర్థవంగా నిర్వహించాలని జయశంకర్ భూపాల పల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లాకేంద్రంలోని పోలీసు కార్యాలయంలో గురువారం ఎన్నికల విధులు, పెండింగ్ కేసులు, నాన్ బెయిలబుల్ వారెంట్ల పైన ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికలను, ప్రజాస్వామ్య పద్ధతిలో స్వేచ్ఛయుతంగా, నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరు కృత నిశ్చయంతో, 24 గంటలు అప్రమత్తతతో విధులను నిర్వహించాలని అన్నారు. ఎన్నికలలో ఓటర్లను ప్రభావితం చేయడానికి డబ్బు, మద్యం, ఇతర సామాగ్రి జిల్లాలోనికి ప్రవేశించకుండా చెక్ పోస్టుల వద్ద వివిధ శాఖల సమన్వయంతో కట్టుదిట్టంగా తనిఖీలు నిర్వహించాలని పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు.

గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులను ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి, ఏ ఏ అంశాలు క్రోడికరించాలి తదితర అంశాల గురించి పోలిసు అధికారులకు వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పని చేసి జిల్లాకు మంచి పేరు తేవాలని, ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, కేసుల్లో పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని తెలిపారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలని, మహిళలకు సంబంధించిన నేరాల్లో, పోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని పేర్కొన్నారు. అలాగే జిల్లా పోలీసులు అసాంఘిక కార్యకలాపాలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ (ఏఆర్) వి. శ్రీనివాస్, భూపాలపల్లి డిఎస్పి ఏ. రాములు, కాటారం డిఎస్పి జి. రామ్మోహన్ రెడ్డి, వర్టికల్ డిఎస్పి నారాయణ నాయక్, ఇన్స్పెక్టర్లు వేణు చందర్, రామ్ నర్సింహారెడ్డి, రంజిత్, కిరణ్, అజయ్ కుమార్, రవీందర్, రాజేశ్వరరావు, సూర్య ప్రకాష్ జిల్లా పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

# నేడు వరంగల్ లో ప్రజా దీవెన పాదయాత్ర

**వరంగల్ మట్టెవాడ, అక్టోబర్ 26, మనం న్యూస్ :** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రజా దీవెన పాదయాత్రలో భాగంగా జిడబ్ల్యూఎంసీ 11 వ డివిజన్ లో పాపయ్యపేట చమన్ మసీద్ నుండి ప్రజా దీవన యాత్ర ప్రారంభమై మసీద్ లైన్ జెండా, రాజీవ్ కాలనీ, పోతన నగర్, రామయ్య ఫంక్షన్ హాల్, మట్టెవాడ పిఎస్ లైన్, రంగంపేట కేఎంసి, బొడ్రాయి జెండా లైన్, వడియాల క్రిష్ణ మూర్తి లైన్, అయ్యప్ప టెంపుల్ లైన్ మీదుగా సాగి భద్రకాళీ టెంపుల్ వద్ద ముగుస్తుంది.



## కార్యకర్తలను బి,ఆర్ఎస్ పార్టీ

# కంటికి రెప్పలా కాపాడు కుంటుంది

**-బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంఎంసి మాజీ చైర్మన్ అందె సుభాష్**



**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 26 మనం న్యూస్:** బి,ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళల అండగా ఉంటుందని కంటికి రెప్పలా కాపాడు కుంటుందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎఎంసి మాజీ చైర్మన్ అందె సుభాష్ అన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మీసం లక్ష్మన్ కొద్దిరోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా మృతుని కూతురు కు 2 లక్షలు అదేవిధంగా అంబేద్కర్ నగర్ కు చెందిన దేవవ్వ గోడ కూలి ప్రమాదవశాత్తు మరణించగా ఆమే భర్త నర్సయ్య కు 2లక్షల ప్రమాద భీమా చెక్కులను ఎల్లారెడ్డిపేట ఎంపీపీ పిల్లి రేణుక కిషన్, జెడ్ పి టి సి సభ్యులు చీటీ లక్ష్మణరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హారి, సీనియర్ నాయకులు అందె సుభాష్, ఎంపిటీసీ సభ్యులు పందిళ్ళ నాగరాణి పర్శరాములు గౌడ్, ఎలగందుల అనసూయ నర్సింలు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి లు కలిసి గురు వారం అందజేశారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు అందె సుభాష్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తూ, నమ్ముకొని ఉన్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఏ పార్టీ కి లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షలకు పైగా మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు వారి కుటుంబాలకు అండగా ఉండడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ఉన్నతంగా ఆలోచించి ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు ఎల్ ఐ సి ఇన్స్యూరెన్స్ భీమా చేయించిందని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కు వెన్నుదన్నుగా నిలుస్తుందని అదే విధంగా ప్రతి కార్యకర్త కూడా బిఆర్ఎస్ పార్టీ కి మద్దతుగా నిలిచి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకుంటామని పార్టీ నాయకులం దరూ అండదండగా ఉంటారన్నారు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హారి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ను గుండెల్లో పెట్టుకొని చూసే పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అనుకోకుండా ప్రమాదం జరిగితే ఆ కుటుంబాన్ని ఆదుకోవడం కోసం బిఆర్ ఎస్ పార్టీ ఇన్స్యూరెన్స్ భీమా అమలుచేస్తుందని అన్నారు.ఆ కుటుంబానికి వ్యక్తి ని భౌతికంగా తేలేకపోయిన ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ బందారపు బాల్ రెడ్డి, డైరెక్టర్ మెండె శ్రీనివాస్ యాదవ్ , మాజీ సర్పంచ్ బాల్ రాజు నర్సాగౌడ్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎడ్ల సందీప్, యూత్ అధ్యక్షులు లక్ష్మన్. సీనియర్ నాయకులు నంది కిషన్, ఆకుల మురళీమోహన్ గౌడ్ , రాజు , మైకల్ , మండల మహిళా అధ్యక్షురాలు అప్సరా ఉన్నిసా , బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంట వెంకటేష్ గౌడ్, రేసు జగన్ , గన్నమనేని సుధాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొర్రి ప్రమోద్, అజ్జాబాయి , ఎలగందుల బాబు, గణేష్, కాంతారావు ,ఉదయ్ , తిరుపతి , సల్మాన్, చక్రీ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించిన

# బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట




**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 26 మనం న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండలానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ కేటాయించిన ప్రచార రథాన్ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య , ఎంపీపీ పిల్లి రేణుక కిషన్, జెడ్ పిటీసీ సభ్యులు చీటీ లక్ష్మణరావు లు గురువారం . జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హారి మాట్లాడుతూ ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రోడ్డుకు ఈవల వైపు మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు రోడ్డుకు అవుతల వైపు ఎన్నికల నియమావళి ప్రకారం ప్రచార రథం తో ప్రచారాన్ని కొనసాగిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వరుస కృష్ణ హరి, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అందే సుభాష్, ఎఎంసి మాజీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి ఎంపీటీసీలు పందిర్ల నాగరాణి పరుశురాం గౌడ్, ఎలగందుల అనసూయ నర్సింలు సింగిల్ విండో డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ బందారపు బాల్ రెడ్డి, డైరెక్టర్ మెండె శ్రీనివాస్ యాదవ్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎడ్ల సందీప్, యూత్ అధ్యక్షులు లక్ష్మన్. మాజీ సెస్ డైరెక్టర్ కుంభాల మల్లారెడ్డి , సీనియర్ నాయకులు నంది కిషన్, మండల మహిళా అధ్యక్షురాలు అప్సరా ఉన్నిసా ,గంట వెంకటేష్ గౌడ్, నేవూరి జగన్ రెడ్డి, వరద సతీష్, రాజు నాయక్, అందె సురేష్, బాలమల్లు, రేసు జగన్ , గన్నమనేని సుధాకర్ రావు, మహేష్ యాదవ్ , నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మకండి గోసపడకండి



**చిగురుమామిడి, అక్టోబర్ 26 మనం న్యూస్:** ఈరోజు భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్, హుస్నాబాద్, హుజురాబాద్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి, హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, బీఆర్ఎస్ యువ నేత వొడితల ఇంద్రనీల్ తదితరులు కొత్తకొండ, చంటయ్యపల్లి, ధర్మారం, రసూల్ పల్లె, మల్లారం, వీర్లగడ్డ తండా లలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఎల్కతుర్తి మండలం వీరనారాయణపూర్ గ్రామ యువకులు హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్, హుస్నాబాద్, హుజరాబాద్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ మాజీమంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో ఎలకతుర్తి మండలం వీరనారాయణపుర్ గ్రామంలోని 30 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే సతీష్ కుమార్, పెద్దిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## భారత జాగృతి నియోజక వర్గ కన్వీనర్ పోలు రాము కాంగ్రెస్ లోకి...



**తిమ్మాపూర్ అక్టోబర్ 26 మనం న్యూస్:** బీఆర్‌యస్ సీనియర్ నాయకులు, భారత జాగృతి మానకొండూర్ నియోజక వర్గ కన్వీనర్ పోలు రాము కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.తిమ్మాపూర్ మండల కేంద్రం లో డీ సీ సీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ స్వయంగా రాముకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.రాము తో పాటు తిమ్మాపూర్ కి చెందిన పలు పార్టీల నాయకులు పార్టీ లో చేరగా కవ్వంపల్లి కండువా కప్పి ఆహ్వానించారు.అంతకు ముందు ర్యాలీ గా గ్రామం లోని ప్రధాన వీధుల గుండా పర్యటించారు.ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.ఎల్.గౌడ్, మామిడి అనిల్, మండల అధ్యక్షులు రమణ రెడ్డి, పోలంపల్లి యం.పి.టి.సి బండారి రమేష్ ,లక్ష్మారెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గోగురి నరసింహ రెడ్డి, నాగునూరి శ్రీనివాస్ ,సమద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో పెట్టుకుంటే కాంగ్రెస్ ను బొంద పెడుతరు జాగ్రత్త

**-శెంకేషీ రవీందర్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు**

**-మేదరవెన కుమార్ యాదవ్ రైతు బందు అధ్యక్షులు**



**కమాన్ పూర్ అక్టోబర్ 26 మనం న్యూస్ :** తెలంగాణ రైతాంగానికి రైతు బందు రైతుల ఖాతాల్లో వేయవద్దని,రుణమాఫీ చేయద్దని కాంగ్రెస్ పార్టీ ఈ సీ కి పిర్యాదు ను ఖండిస్తూ రామగిరి మండల బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన తెలియజేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్న సమయంలో రైతుల సంక్షేమం కోసం ఏమి చెయ్యలేదు అధికార బీ ఆర్ ఎస్ పార్టీ కే సీ ఆర్ రైతుల పక్షాన నిలబడి రైతు బందు,రైతు భీమ, ఋణ మాఫీ,24 గంటల కరెంటు,ఎరువులకొరత లేకుండా రైతుల కు ఎలాంటి దళారీ వ్యవస్థ లేకుండా ధాన్యం కొనుగోలు చేసి వాళ్ళ అకౌంట్ లల్లో డబ్బులు జమచేసి రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూఉంటే కండ్లు ఓర్వని కాంగ్రెస్ నాయకులు రైతు బందు,ఋణ మాఫీ,చేయొద్దని ఈ సీ కి పిర్యాదు చేసి తెలంగాణా రైతుల ఆగ్రహానికి గురి కాక తప్పదు అని అన్నారు. రైతు ల పట్ల ఇలాంటి వ్యతిరేక చేష్టలు చేస్తే తెలంగాణ రైతాంగం కాంగ్రెస్ పార్టీ ని బొందపెట్టడం కాయం అని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు చింతపట్ల నాగరాజు,నాయకులు పీ వీ రావు,గాజుల ప్రసాద్, కాపురబోయిన భాస్కర్, చిందం రమేష్ ,బూర్గు రాజు,దుబ్బాక సత్యా రెడ్డి,దమెర శ్రీను, కలవేన సదానందం,జాపతి శేకర్,తుమ్మల అశోక్, బత్తిని ప్రశాంత్,ఉగ్గే కుమార్,అమ్ముల కృష్ణా,చిప్ప సత్యం,ఎంజాల ఓదెలు,ఇజ్జగిరి సాకేత్,వరుణ్, కైలాస్,ముక్కెర కుమార స్వామి,సదానందం,గెల్లు భార్గవ్ తదితర నాయకులు రైతులు పాల్గొన్నారు.